

తెలంగాణ

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 258 సోమవారం 19 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

రష్యా ఇంధన కొనుగోళ్ల పై ఆంక్షల నుంచి భారత్‌కు తాత్కాలిక మినహాయింపు

60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్ ప్రభుత్వం
భారత్ ఒక్కసారిగా మారడం కష్టమని అమెరికా వ్యాఖ్య
భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని సంకేతాలు


2

హెచ్-1బీ వీసాదారుల పై చేసిన ‘బానిసలు’ వ్యాఖ్యలపై వాన్స్ వివరణ

నా మాటలు సరికావు, ఆ తప్పు తనదేనని అంగీకరించిన వైనం
భారత్ నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైన తర్వాత ఉపాధ్యక్షుడి స్పందన
తన విమర్శ కంపెనీల విధానాలపైనే కానీ, ఉద్యోగులను ఉద్దేశించి కాదని స్పష్టీకరణ


2

హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలు.. పాల్గొన్న సీతక్క



నగరంలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో అమరజ్యోతి ప్రాంగణం వద్ద బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆమె ఆధ్వర్యంలో ఇతర మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు.

– మిగతా2లో

ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఘటన.. బాధితులకు సీఎం రేవంత్ భరోసా



నాదర్గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించారు. కాగా.. హైదరాబాద్ శివారులోని నాదర్గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన డాండియా వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

– మిగతా2లో

తెలంగాణ ప్రాజెక్టుల పై ఏపీ అభ్యంతరాల ను తోసిపుచ్చిన గోదావరి బోర్డు



అనుమతులు పొందిన ప్రాజెక్టులను పునఃసమీక్షించే అధికారం లేదని స్పష్టీకరణ
ఈ నెల 30న జరగనున్న బోర్డు సమావేశం
నిధులు, టెలిమెట్రీ కేంద్రాల ఏర్పాటు పై అజెండాలో చర్చ

2

జర్మనీ ఉద్యోగాల పేరిట టోమ్‌కామ్ భారీ మోసానికి పాల్పడిందన్న హరీశ్ రావు

70 మంది యువకుల నుంచి ఒక్కొక్కరి దగ్గర రూ.4.5 లక్షల వరకు వసూలు
రెండేళ్లు గడిచినా ఒక్కరికీ ఉద్యోగం రాలేదని, ఇంటర్వ్యూ కూడా జరగలేదని ఆరోపణ
బాధితులకు నష్టపరిహారం ఇచ్చి, సీఐడీ విచారణ జరపాలని బీఆర్ఎస్ డిమాండ్
టోమ్‌కామ్ ఫీజులు, ఇచ్చిన ఉద్యోగాల పై శ్వేతపత్రం విడుదల చేయాలని విజ్ఞప్తి


2

జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్



నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. – మిగతా2లో

జూబ్లీహిల్స్‌లోని ఫోర్ ఫాదర్స్ పబ్ పై చర్యలు



2

తాగునీటి దుర్వినియోగం పై జలమండలి కఠిన చర్యలు
పబ్ వాటర్ కనెక్షన్‌ను తొలగించి, ట్యాంకర్ల సరఫరా నిలిపివేత
నీటి వృథాపై ఫిర్యాదు చేయాలని ప్రజలకు జలమండలి పిలుపు

ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఘటన.. బాధితులకు సీఎం రేవంత్ భరోసా

నాదర్గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించారు. కాగా.. హైదరాబాద్ శివారులోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన డాండియా వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ దీపాలతో అలంకరించిన భారీ ఆర్చ్ ఒక్కసారిగా కూలిపోవడంతో ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థిని నారాయణదాసు సోనా (18) మృతి చెందగా.. మరో 14 మంది విద్యార్థులు గాయపడ్డారు. మృతురాలి సోదరి మీనా కూడా ఈ ఘటనలో గాయపడినట్లు సమాచారం.

పోలీసుల బందోబస్తు.. దర్యాప్తు ప్రారంభం..

ప్రమాద నేపథ్యంలో ఎంవీఎస్ఆర్ కాలేజీ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి.. ఘటనాస్థలికి ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. వేడుకల నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. భారీ ఆర్చ్ ఏర్పాటులో భద్రతా ప్రమాణాలు పాటించారా, తగిన అనుమతులు తీసుకున్నారా అనే కోణంలో ఆదిభట్ల పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఈవెంట్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం, యాజమాన్యం మరియు నిర్వాహకుల నిర్లక్ష్యంపై విచారణ కొనసాగుతోంది.

జర్మనీ ఉద్యోగాల పేరిట టోమ్‌కామ్ భారీ మోసానికి పాల్పడిందన్న హరీశ్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టోమ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) నిరుద్యోగ యువతను దోచుకునే ఓ పెద్ద రాకెట్‌గా మారిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. జర్మనీలో ఉద్యోగాల పేరు చెప్పి 70 మందికి పైగా యువకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, వారిని నట్టేట ముంచారని సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హరీశ్ రావు ఆరోపణల ప్రకారం, సుమారు 15 జిల్లాల నుంచి 70–75 మంది నిరుద్యోగ యువకుల నుంచి టోమ్‌కామ్ ఒక్కొక్కరి దగ్గర రూ.4.10 లక్షల చొప్పున వసూలు చేసింది. పరీక్షలు, ఇన్సూరెన్స్, వీసా ఖర్చులతో కలిపి ఇది ఒక్కో అభ్యర్థికి దాదాపు రూ.4.5 లక్షలకు చేరిందని ఆయన వివరించారు. పేద రైతు కుటుంబాలకు చెందిన వారు తమ ఇంట్లోని మహిళల బంగారాన్ని తాకట్టు పెట్టి, అప్పులు చేసి ఈ డబ్బు కట్టారని, రెండేళ్లు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో ఇంకా వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లు దాటినా, బాధితుల్లో ఒక్కరిని కూడా ఒక్క జర్మన్ కంపెనీ కూడా ఇంటర్వ్యూ చేయలేదని హరీశ్ రావు తెలిపారు. జర్మన్ భాషలో బీ1 పరీక్ష పాసైన వారిని, ఇప్పుడు బీ2 పాస్ కావాలని చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వీరిలో తొమ్మిది మంది జర్మనీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారంటూ టోమ్‌కామ్ ప్రచారం చేసుకున్నా, ఒక్కరు కూడా వెళ్లలేదని స్పష్టం చేశారు. ఈ అభ్యర్థులతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏదైనా వివాదం తలెత్తితే 1,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్నో కోర్టులో తేల్చుకోవాలని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. టోమ్‌కామ్ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలని ఆర్టీఐ ద్వారా అడిగినా, గడువు ముగిసినా సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు. బాధితులు రెండేళ్లుగా ఎదురుచూస్తుంటే, ఈ ఏడాది జూన్‌లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్త టోమ్‌కామ్ బ్యాచ్‌ను ప్రారంభించి ఉద్యోగ హామీలు ఇవ్వడం బాధితులను అవమానించడమేనని హరీశ్ రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఈ మోసానికి పాల్పడిన టోమ్‌కామ్, ఫెయిర్‌స్ట్రీట్ ఇండియా సంస్థల నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయిని బాధితులకు తిరిగి చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. వారు కోల్పోయిన రెండేళ్ల కాలానికి, వడ్డీ భారం, మానసిక వేదనకు నష్టపరిహారం అందించాలన్నారు. బాధితులందరికీ ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, ఈ వ్యవహారంపై తక్షణమే సీఐడీ లేదా జ్యుడీషియల్ విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఫీజుల వసూళ్లు, కల్పించిన ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హరీశ్ రావు తన పోస్టులో స్పష్టం చేశారు.

జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్హెచ్ఎం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,000 మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు పనిచేస్తుండగా, తాజా జీవో కారణంగా కొందరి జీతాల్లో రూ.4,000 నుంచి రూ.5,000 వరకు కోత పడిందని కవిత ఆరోపించారు. ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరికి జీతాలు పెంచి, మరికొందరికి తగ్గించడంలో వివక్ష కనిపిస్తోందని ఆమె విమర్శించారు. కేంద్రం ఎన్హెచ్ఎం జీతాల కోసం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదని కవిత విమర్శించారు. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు ఇప్పటికే ఎన్హెచ్ఎం సిబ్బందిని పర్మినెంట్ చేశాయని గుర్తుచేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 30 శాతం జీతాలు పెంచి, వారిని క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో ఎన్హెచ్ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని కవిత నొక్కి చెప్పారు. ఉద్యోగులు నిరసన తెలిపేందుకు అనుమతి నిరాకరించడం, ఆరోగ్య మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచడంతో పాటు, ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగులకు మద్దతుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

జూబ్లీహిల్స్‌లోని ఫోర్ ఫాదర్స్ పబ్ పై చర్యలు

హైదరాబాద్ మహానగరంలో తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టే దిశగా జలమండలి కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ లోని ఓ ప్రముఖ పబ్‌పై భారీ జరిమానా విధించడంతో పాటు, నీటి కనెక్షన్‌ను తొలగించి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. నీటి వృథా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఈ చర్యల ద్వారా స్పష్టం చేసింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న 'ఫోర్ ఫాదర్స్ పబ్' తాగునీటిని విపరీతంగా దుర్వి నియోగం చేస్తున్నట్లు జలమండలికి ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన విజిలెన్స్ అధికారులు, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. పబ్‌లో నీటిని వృథా చేస్తున్నట్లు తనిఖీల్లో నిర్ధారణ కావడంతో, యాజమాన్యానికి రూ.20 వేల జరిమానా విధించారు. అంతటితో ఆగకుండా, ఆ పబ్ తాగునీటి కనెక్షన్‌ను శాశ్వతంగా తొలగించారు. అంతేకాక, జలమండలి ఫిల్లింగ్ స్టేషన్ల నుంచి కమర్షియల్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను కూడా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

వేసవి దృష్ట్యా కఠిన చర్యలు.. ప్రజలకు విజ్ఞప్తి

వచ్చే ఏడాది వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకే ఈ కఠిన చర్యలు చేపట్టినట్లు జలమండలి స్పష్టం చేసింది. ప్రతి నీటి చుక్కనూ పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లు వంటి వాణిజ్య సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నీటి వృథాకు పాల్పడితే ఇలాంటి చర్యలే కొనసాగుతాయని హెచ్చరించింది. నీటి సంరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని జలమండలి కోరింది. ఎక్కడైనా తాగునీటి దుర్వి నియోగం జరుగుతున్నట్లు గమనిస్తే, ఫొటోలు లేదా వీడియోలతో సహా పూర్తి వివరాలను వాట్సాప్ నంబర్ 99499 30003కు పంపాలని సూచించింది. లేదా కస్టమర్ కేర్ నంబర్ 155313కు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.

హెచ్-1బీ వీసాదారుల పై చేసిన 'బానిసలు' వ్యాఖ్యలపై వాన్స్ వివరణ

హెచ్–1బీ వీసాదారులను 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' (ఒప్పంద బానిసలు) అని సంబోధిస్తూ తాను చేసిన వ్యాఖ్యలపై అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ వెనక్కి తగ్గారు. తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆ పదప్రయోగం సరికాదని అంగీకరించారు. తన విమర్శ ఉద్యోగులను ఉద్దేశించి కాదని, అమెరికా కంపెనీలు అనుసరిస్తున్న వీసా విధానాలను లక్ష్యంగా చేసుకుని మాత్రమే అని స్పష్టం చేశారు. భారత్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు. సీబీఎస్ నిర్వహించిన ఒక టౌన్‌హాల్ కార్యక్రమంలో జేడీ వాన్స్ మాట్లాడుతూ.. "నా మాటలు సరైనవి కావు, ఆ తప్పు నాదే" అని అంగీకరించారు. అమెరికన్లతో భర్తీ చేయలేని ఉద్యోగాలని చెప్పి, విదేశీ నిపుణులను నియమించుకుంటున్న కంపెనీల గురించే తాను మాట్లాడానని వివరించారు. వీసాపై ఆధారపడి పనిచేయడం వల్ల ఉద్యోగులు యాజమాన్యాల చేతిలో శక్తిహీనులుగా మారుతున్నారని, ఉద్యోగం పోతే తమ దేశానికి తిరిగి వెళ్లాల్సి వస్తుందన్న భయంతో వారు ఫిర్యాదు చేయడానికి కూడా సాహసించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ బలహీనతను కంపెనీలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయని వాన్స్ ఆరోపించారు. ఈ నెల ప్రారంభంలో వాన్స్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' అనే పదం అత్యంత అవమానకరమని, దీని వెనుక బాధాకరమైన చారిత్రక, వలసవాద నేపథ్యం ఉందని భారత్ స్పష్టం చేసింది. భారతీయ నిపుణులు అత్యంత విద్యావంతులని, నైపుణ్యం కలవారని, వారు అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ఆవిష్కరణలకు ఎనలేని సేవలందిస్తున్నారని విదేశాంగ శాఖ గుర్తుచేసింది. తరతరాలుగా వలస వచ్చిన వారి వల్లే అమెరికా చరిత్ర రూపుదిద్దుకుందన్న విషయాన్ని కూడా నొక్కి చెప్పింది. కొన్ని ఐటీ సంస్థలను గ్రీన్ కార్డ్ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా జేడీ వాన్స్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికన్ ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ నిపుణులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత నిపుణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయి. తాజాగా వాన్స్ వివరణతో ఈ వివాదం కొంత సద్దుమణిగినట్లు కనిపిస్తోంది.

హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలు.. పాల్గొన్న సీతక్క

నగరంలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో అమరజ్యోతి ప్రాంగణం వద్ద బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆమె ఆధ్వర్యంలో ఇతర మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క పూలను అందంగా పేర్చి.. బతుకమ్మను సిద్ధం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవనశైలికి ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ పండుగను వారంతా సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. దీంతో అమరజ్యోతి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ బతుకమ్మ వేడుకలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యం ఉన్న సంగతి తెలిసిందే. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, మహిళలు సమూహాలుగా ఏర్పడి పాటలు పాడుతూ ఈ పండుగను జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. మహిళల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడంలోనూ ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుంది.

తెలంగాణ ప్రాజెక్టుల పై ఏపీ అభ్యంతరాలను తోసిపుచ్చిన గోదావరి బోర్డు

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యక్తం చేసిన అభ్యంతరాలను గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) తోసిపుచ్చింది. ఇప్పటికే అన్ని అనుమతులు పొందిన ప్రాజెక్టుల గురించి మళ్లీ చర్చించే అధికారం తమకు లేదని బోర్డు స్పష్టం చేసింది. ఈ మేరకు ఏపీ అభ్యంతరాలను పక్కన పెడుతూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ)ల నుంచి అనుమతులు పొందిన ప్రాజెక్టులను పునఃసమీక్షించ లేమని గోదావరి బోర్డు తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాజెక్టుల పై ఏపీ వ్యక్తం చేసిన అభ్యంతరాలను బోర్డు పరిగణనలోకి తీసుకోలేదు. మరోవైపు, ఈ నెల 30వ తేదీన జరగనున్న బోర్డు సమావేశానికి సంబంధించిన అజెండాను ఉభయ రాష్ట్రాలకు పంపింది. గత 17వ సమావేశపు మినిట్స్‌ను ఆమోదించడం, బోర్డు నిర్వహణకు తెలుగు రాష్ట్రాలు నిధులు కేటాయించడం, ప్రాజెక్టుల వద్ద నీటి లభ్యతను కొలిచేందుకు టెలిమెట్రీ కేంద్రాల ఏర్పాటు వంటి కీలక అంశాలను అజెండాలో చేర్చారు. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టుల మదింపు పురోగతిపైనా ఈ సమావేశంలో చర్చించనున్నారు. అయితే, తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన ఏపీ అభ్యంతరాలకు అజెండాలో చోటు కల్పించకపోవడం గమనార్హం.

రష్యా ఇంధన కొనుగోళ్ల పై ఆంక్షల నుంచి భారత్‌కు తాత్కాలిక మినహాయింపు

భారత్ అమెరికాకు అత్యంత ముఖ్యమైన మిత్రదేశమని, ఇంధన అవసరాల కోసం రష్యాపై ఆధారపడటాన్ని ఒక్క రోజులో మార్చుకోవడం కష్టమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో వ్యాఖ్యానించారు. రష్యా నుంచి భారీగా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు అమెరికా తాత్కాలిక ఊరట కల్పిస్తూ అమెరికా నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రుబియో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాపై విధించిన ఆంక్షల చట్టం నుంచి భారత్ సహా కొన్ని దేశాలకు 60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం 'లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్' కింద ఈ వెయివర్‌పై సంతకం చేశారు. ఈ చట్టం ప్రకారం, రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు, గ్యాస్ కొనుగోలు చేసే టాప్ 5 దేశాల (భారత్, చైనా సహా) నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం ఉంది. అయితే, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ట్రంప్ ఈ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేశారు. శనివారం వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన మార్కో రుబియో, ఈ నిర్ణయం వెనుక గల కారణాలను వివరించారు. "ఈ ఆంక్షలు కేవలం రష్యాపైనే కాదు. భారత్ వంటి ఇతర దేశాలపైనా టారిఫ్‌ల రూపంలో ప్రభావం చూపుతాయి. అందుకే అధ్యక్షుడు 60 రోజుల సమయం తీసుకుని, ప్రపంచ, అమెరికా ఆర్థిక వ్యవస్థలపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని భావిస్తున్నారు" అని తెలిపారు. భారత్ ఇంధన వనరులను వైవిధ్యపరుచుకుంటున్నప్పటికీ, రష్యా నుంచి ఇంకా గణనీయమైన మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని, ఇది ఒక్కరోజులో మారే ప్రక్రియ కాదని ఆయన స్పష్టం చేశారు.ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి చౌకగా ముడి చమురు లభించడంతో భారత్ భారీగా దిగుమతులను పెంచుకుంది. ప్రస్తుతం భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా ఉంది. అయితే, తమ ఇంధన భద్రత కోసం వివిధ దేశాల నుంచి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొనుగోళ్లు జరుపుతామని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్, భారత్ పర్యటనలో ఉన్న రుబియో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమై, జామ్‌నగర్‌లోని రిఫైనరీని సందర్శించనున్నారు. ఈ 60 రోజుల అధ్యయనం తర్వాత అమెరికా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఈ మినహాయింపు భారత్‌కు ఉపశమనం కలిగించినప్పటికీ, భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

సంపాదకీయం

ఆనాటి ధన్‌ఖడ్ వెనుక అసలు కథ..



భారతదేశ పురోభివృద్ధిని అడ్డుకోవడంతోపాటు దేశంలో రాజకీయ నాయకత్వాన్ని బలహీనపరచడానికి విదేశీ శక్తులు... ముఖ్యంగా అమెరికాలోని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయా? ప్రముఖ న్యాయవాది, మాజీ సొలిసిటర్ జనరల్ హరీశ్ సాల్వే కూడా తాజాగా ఇలాంటి ఆరోపణలే చేశారు. సాల్వే వంటి వారి వ్యాఖ్యలను, ఆరోపణలను తేలికగా తీసిపారేయ కూడదు. మన దేశ అంతర్గత వ్యవహారాలలో విదేశీ శక్తుల జోక్యంపై ఆరోపణలు వినిపించడం కొత్త కాదు. దివంగత ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఎలాంటి అలజడి ఏర్పడినా, వాటి వెనుక విదేశీ శక్తుల పాత్ర ఉందని ఆరోపించేవారు. భారతదేశం బలమైన శక్తిగా ఎదగడాన్ని అమెరికా వంటి దేశాలు సహజంగానే జీర్ణించుకోలేవు. తమ దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతూ, తమ పెద్దన్న పాత్రను భారతదేశం అంగీకరించాలని అమెరికా కోరుకుంటుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ నేపథ్యంలో హరీశ్ సాల్వే వంటి వారి ఆరోపణలను కొట్టిపారేయలేము. 'సర్'కు వ్యతిరేకంగా ఓట్ చోరీ పేరిట కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఇటువంటి ఆరోపణలకు ప్రాధాన్యం సంతరించుకుంటోంది. కొంతకాలం క్రితం శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో జెన్--జీ ఉద్యమాలు రావడం, ప్రభుత్వాలు పతనం కావడం తెలిసిందే. జనాభా పరంగా చైనాతో పోటీపడుతూ ఆర్థికంగా ఎదుగుతున్న భారతదేశం ఇప్పుడు అంతర్జాతీయ ఉత్పత్తులకు అతి పెద్ద మార్కెట్‌గా అవతరించింది. ఈ కారణంగా భారతదేశంలో తమకు అనుకూల ప్రభుత్వాలు ఉండాలని, ప్రభుత్వాల విధానాలు తమ వ్యాపార, రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలని విదేశీ శక్తులు కోరుకోవడం సహజం.హరీశ్ సాల్వే ఆరోపణల్లో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియాలంటే ఒక ఏడాది వెనక్కు వెళ్లాలి. అప్పుడు భారత ఉప రాష్ట్రపతిగా ఉండిన జగదీప్ ధన్‌ఖడ్ ఉన్నపళంగా రాజీనామా ఎందుకు చేశారు? అందుకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? విదేశీ శక్తులతో ఆయన చేతులు కలిపారా? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిరపరచి ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసే ప్రయత్నాలు జరిగాయా? ఈ ప్రశ్నలకు సమాధానం లభిస్తే తెర వెనుక ఏం జరిగిందో తెలుస్తుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్‌వర్మను అభిశంసించే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో తలెత్తిన విభేదాల వల్ల జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశారని అప్పట్లో అందరూ భావించారు. సదరు ప్రచారాన్ని మీడియా కూడా నమ్మింది. అయితే తెర వెనుక జరిగింది మరొకటి అని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీని బలహీనపరచడానికి అమెరికాలోని కొన్ని శక్తులు ప్రయత్నించాయి. తమ ప్రయత్నాలకు ఊతం ఇచ్చి ముందుకు తీసుకువెళ్లేది ఎవరా? అని ఆరా తీశారు. ఈ క్రమంలో అప్పటి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, అనిల్ అంబానీలను ఆ శక్తులు ఎంచుకున్నాయట! ఈ ఇరువురూ ప్రధాని మోదీని ఏం చేయగలరు? అన్న ప్రశ్న రావడం సహజం. 2024 సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి సొంతంగా మెజారిటీ లభించలేదు. దీంతో బిహార్‌లోని జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం పార్టీలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నరేంద్ర మోదీకి ఏర్పడింది.టీడీపీ, జేడీయూతోపాటు చిరాగ్ పాశ్వాన్, అరవింద్ కేజ్రీవాల్ వంటి వాళ్లు సహకరిస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం పతనం అవుతుందని, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయవచ్చునని ఆ శక్తులు అంచనాకు వచ్చాయి. పిల్లి మెడలో గంట కట్టేది ఎవరు? అని ఆరా తీసిన సదరు శక్తులకు అప్పటి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కనిపించారట! రాజ్యసభ చైర్మన్‌గా ఉన్న ఆయన అయితే రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపడం సులువు అవుతుందన్న నిర్ణయానికి వచ్చిన విదేశీ శక్తులు ఆయనను సంప్రదించగా ఓకే చెప్పారట. ధన్‌ఖడ్‌ను కలిసే ముందు ఆయా రాజకీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపే బాధ్యతను అనిల్ అంబానీకి అప్పగించారట! అయితే, అనిల్ అంబానీ కొంత మేరకు మాత్రమే తన పాత్రను పోషించగలిగారు. వ్యాపార పరంగా దెబ్బతిన్న అనిల్ అంబానీని ప్రధాన రాజకీయ పార్టీలు సీరియస్‌గా తీసుకోలేదు. అనిల్ అంబానీ నుంచి ఎన్ని విజ్ఞప్తులు వచ్చినా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. జేడీయూ అధినేత నితీశ్‌కుమార్, ఆప్ అధినేత కేజ్రీవాల్‌ను మాత్రమే అనిల్ అంబానీ కలుసుకోగలిగారని చెబుతున్నారు. అప్పటికే అనారోగ్యంతో ఉన్న జేడీయూ నేత నితీశ్‌కుమార్ కూడా అనిల్ అంబానీ ప్రతిపాదనలను సీరియస్‌గా తీసుకోలేదు. ఇక కేజ్రీవాల్ వంటి వారు జగదీప్ ధన్‌ఖడ్‌ను కలిసినట్టు అప్పట్లోనే వార్తలొచ్చాయి. అమెరికాలోని శక్తులు మన దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోబోతున్నాయని ఉప్పందుకున్న కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు మరింత సమాచార సేకరణలో పడ్డాయి. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఏదో జరగబోతోందని తెలుసుకున్న చంద్రబాబు, నితీశ్‌కుమార్, చిరాగ్ పాశ్వాన్ వంటివారు విషయాన్ని ప్రధాని మోదీని కలిసి వివరించినట్టు తెలిసింది. అప్పటికే నిఘా వర్గాల ద్వారా కొంత సమాచారాన్ని సేకరించుకున్న ప్రధాని మోదీ ఈ అంశంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను ఎవరెవరు కలుసుకున్నారో ఆరా తీశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రి లోకేశ్‌ను కూడా ఆరా తీశారు. తాను అప్పుడే కాదు -- ఎప్పుడూ జగదీప్ ధన్‌ఖడ్‌ను కలవలేదని ఆయన కేంద్ర పెద్దలకు స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ఎవరి సహకారం తీసుకోవాలని అనుకున్నారో వారందరూ తెర వెనుక జరుగుతున్న కుట్రల గురించి ప్రధాని మోదీకి చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది.

తెలంగాణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



మాధవరం కాలనీలో తెల్ల సదాలక్ష్మి హరికృష్ణ



అల్విన్ కాలనీ ఈస్ట్ సాయి నగర్ లో బతుకమ్మ ఉత్సవాలు



ఎడ్ల శ్రీలత రంజిత్



కూకట్ పల్లి దేవి స్థానం లో మాధవరం స్వాతి రామారావు



నామాల హాస్విత, బొల్లికొండ మౌనిక



సింగరపు వెంకటమ్మ. సంగీ సుమలత

కీసరలో బెల్ట్ షాపుల దందా!

-బాలుడికి మద్యం క్వార్టర్ విక్రయించినట్లు ఆరోపణలు..

-ఎక్సైజ్ శాఖ తీరుపై విమర్శలు

(అక్టోబర్ 18) హైదరాబాద్ తెహెల్కా న్యూస్:

కీసర ప్రాంతంలో బెల్ట్ షాపుల పేరుతో మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే విమర్శల నేపథ్యంలో, ఓ బాలుడికి క్వార్టర్ బాటిల్ మద్యం విక్రయించినట్లు వచ్చిన ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. కీసర పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేని చోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్సు పొందిన దుకాణాల నుంచి ఇతర ప్రాంతాలకు మద్యం తరలించి విక్రయిస్తున్నారా? బెల్ట్ షాపుల నిర్వహణ వెనుక ఎవరున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అక్రమ విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ ఈ ప్రాంతంలో ఎలాంటి తనిఖీలు నిర్వహిస్తోంది, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటోందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

-బాలుడికి మద్యం విక్రయించడంపై ఆందోళన

ఈ వ్యవహారంలో బాలుడికి నేరుగా మద్యం క్వార్టర్ బాటిల్ విక్రయించినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. మైనర్లకు మద్యం అందకుండా కట్టడి చేయాల్సిన బాధ్యత విక్రయదారులతో పాటు పర్యవేక్షణ అధికారులపైనా ఉంది. చిన్న వయసులోనే మద్యం అందుబాటులోకి రావడం బాలల ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అసలు ఈ విక్రయం ఎక్కడ జరిగింది? మద్యం విక్రయించిన వ్యక్తి ఎవరు? సంబంధిత కేంద్రానికి అనుమతి ఉందా? అనే అంశాలపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



-ఇన్‌స్పెక్టర్ స్పందనపై ఎదురుచూపులు

ఈ ఆరోపణలపై వివరణ కోరేందుకు ఘట్‌కేసర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌ను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించినా ఆయన స్పందించలేదని సమాచారం అందించిన వ్యక్తి పేర్కొన్నారు. అయితే, ఆయన స్పందించకపోవడానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ నేపథ్యంలో కీసర ప్రాంతంలో అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ విచారణ చేపట్టి, తనిఖీల వివరాలు వెల్లడించాలనే డిమాండ్ వినిపిస్తోంది. బెల్ట్ షాపుల నిర్వహణపై వస్తున్న ఆరోపణలను అధికారులు ఎంతవరకు పరిశీలిస్తారు? బాలుడికి మద్యం విక్రయించినట్లు వచ్చిన ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అన్నది వేచి చూడాలి.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: డాక్టర్ దీప్తి పటేల్

-శివం టెంపుల్‌లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన కాలేరు పద్మ, డాక్టర్ దీప్తి పటేల్

అంబర్‌పేట: అక్టోబర్ 18తెహెల్కా న్యూస్;



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మానవ మనుగడతో పాటు సమస్త జీవరాశుల మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని డాక్టర్ దీప్తి పటేల్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా, 'గుడికి గుడికి జమ్మి చెట్టు' కార్యక్రమంలో భాగంగా అంబర్‌పేట నియోజకవర్గంలోని శివం టెంపుల్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సతీమణి పద్మ, వారి కుమార్తె డాక్టర్ దీప్తి పటేల్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి పటేల్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటడమే కాకుండా, వాటిని పెరిగే వరకు సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించ వచ్చని పేర్కొన్నారు. ఆలయాల ప్రాంగణాల్లో జమ్మి చెట్లను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రకృతిపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చవచ్చన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టి కోట్లాది మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై పచ్చదనం పెంపునకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్, హరితసేన అంబర్‌పేట నియోజకవర్గ అధ్యక్షుడు నిరంజన్ పూలే, గోల్నాక డివిజన్ హరితసేన అధ్యక్షుడు సురేష్ గౌడ్, బాగ్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షురాలు బండారి పద్మజా ముదిరాజ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షురాలు పాటూరి స్వప్న మురళీధర్, హరితసేన కమిటీ సభ్యులు నల్గొండ నరేందర్, నిమ్మల యాదగిరి, సాయిరాం గౌడ్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రౌతు కళ్యాణ్

నడిగూడెం: అక్టోబర్ 18(తెహెల్కా న్యూస్)



భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రౌత్ కళ్యాణ్ నియమితులైనారు నా ఎన్నికకు సహకరించిన,బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవిత రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డికి కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి, యువతను రాజకీ యాల్లో చైతన్యవంతులను చేయడానికి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని. యువతను సంఘటితం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని కళ్యాణ్ హామీ ఇచ్చారు.

పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా వెంకటేశ్వర రావు నియామకం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 18



పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా కూకట్ పల్లి కి చెందిన ఎం.వెంకటేశ్వర రావు నియమితులైయ్యారు. ఇటీవల సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ లో కూకట్ పల్లి మండలం అల్విన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర రావు కు చోటుదక్కింది. కూకట్ పల్లి చెందిన వెంకటేశ్వర రావు రాష్ట్ర కమిటీ కి ఎన్నిక కావడం పట్ల కూకట్ పల్లి టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తాను రాష్ట్ర కమిటీ కి ఎన్నిక కావడానికి సహకరించిన ఉపాధ్యాయులదరికి, సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ షిరిడి సాయి సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం, అక్టోబర్ 18(తెహెల్కా న్యూస్)



మండల కేంద్రంలో శిరిడి సాయి సేవా సమితి నూతన అధ్యక్షుడుగా పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనంతల కృష్ణయ్య, ఆర్థిక కార్యదర్శిగా బీ మహేష్, ఉపాధ్యక్షులుగా ఎస్ ఎన్ మూర్తి, బోనగిరి ఉపేందర్, సహాయ కార్యదర్శిలుగా అనంతుల మహేష్,దివ్వెల శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులుగా వందన దయాకర్, వందనపు సూర్యప్రకాశరావు, బెల్లంకొండ సత్యనారాయణ, వందనపు కృష్ణమూర్తి , మండవ వెంకటేశ్వరరావు ,నాగవరపు రాము, చారాల విజయ, వి మురళీ మోహన శర్మ, కొప్పుల శేఖర్ రెడ్డి, చాపల శ్రీహరి రాజు, మండవ బిక్షం, నకిరేకంటి కిషోర్, గౌరవ సలహాదారులుగా రేపాల పురుషోత్తం ,ఎం వి రమణ రావు ,చిల్లంచర్ల సత్యనారాయణ ,లావురి బాలాజీ నాయక్ ,వందనపు చంద్రమోహన్లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

సంక్షేమ పథకాలతో భవన నిర్మాణ కార్మికులకు భరోసా

జనసేన నాయకులు : మమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 18

కూకట్ పల్లి నియోజకవర్గం ఏ వి బి పురంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణంలో భవన నిర్మాణ కార్మికులకు సుమారు 300 మందికి లేబర్ కార్డులు మరియు ఈ శ్రమ్ కార్డులు జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ము మ్మారెడ్డి ప్రేమకుమార్ చేతుల మీదుగా పంపిణి చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు ఆలయ ప్రాంగణంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు మరియు శ్రామికులకు జనసేన పార్టీ అధ్య క్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక ద్రుష్టి సారించారాని శ్రామికులకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు కొల్లా శంకర్ మరియు ఏవిబి పురం జనసైనికులు ప్రసాద్ రావు, సింహాద్రి, రాజు, పేరంబరావు, లక్ష్మణరావు, శివ శంకర్, గోవింద్, దుర్యోధన ధనుంజయ్, అనం తరావు, కృషి తదితరులు పాల్గొన్నారు.

దుర్గా నవరాత్రులలో భాగంగా దుర్గా మాత పల్లకి సేవా కార్యక్రమం



తెహెల్కా న్యూస్ భువనగిరి18-10-2026.

8 వ వార్డులో దుర్గా నవరాత్రుల లో భాగంగామాజీ కౌన్సిలర్ ఇట్ట బోయిన సబితగోపాల్ ఆహ్వానం మేరకు అమ్మ వారిని దర్శించు కొని దుర్గామాత పల్లకి సేవా కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయు లు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్య క్షులు ఏవి కిరణ్ కుమార్,బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యద ర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తెహెల్కా న్యూస్ భువనగిరి 18-10-2026.



భువనగిరి పట్టణ కొత్త బస్టాండ్ ఎదురుగా గణేష్ యూత్ అసో సియేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు ఎంతో ఉత్సాహంతో ఆటలు, కోలాటాలు,ఆడుతూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ అసోసియేషన్ కార్యవర్గం. వార్డు మహిళలు, కట్కమోజు లతాశ్రీ. ఆరే అంజమ్మ,కట్కమోజు రోజా భవిత, సత్యలక్ష్మి, చేన్నోజు వాణి కొరివి అనిత,ఆరే భాగ్య, కర్నాటి భాగ్య, గూడ బోయిన లలిత,ఎట్టి జయ, వార్డు ప్రజలు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దసరా పర్వదినాన్ని పురస్కరిం చుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో ఆయుధ, వాహన పూజలు ఆయుధాలు వాహనాలను జాగ్రత్తగా వినియోగిస్తూ

-ఆరో గ్యంగా,ఆనందంగావిధులు నిర్వ హించాలి. జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్.



తెహెల్కా న్యూస్ భువనగిరి 18-10-2026.

దసరా పర్వదినాన్ని పురస్కరిం చుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరిలోని DAR హెడ్‌క్వార్ట ర్స్‌లో ఆయుధ, వాహన పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ పాల్గొని పోలీస్ ఆయు ధాలు,వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ.. పోలీస్ విధుల్లో ఆయుధా లు,వాహనాలు ఎంతో కీలకమై నవని,వాటిని ఎల్లప్పుడూ అప్ర మత్తతతో, బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎలాంటి ప్రమా దాలు, ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త లు పాటిస్తూ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ అధికారులు,సిబ్బంది ఆయురా రోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని,ప్రజలకు మె రుగైన సేవలు అందిస్తూ ఆనంద కరమైన వాతావరణంలో విధు లు నిర్వర్తించాలని ఆకాంక్షించా రు.దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి,శ్రేయస్సు తీసుకురావాల ని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీలు లక్ష్మీ నారాయణ, వినోద్, డీఎస్పీలు శ్రీనివాస్ నాయుడు,సురేష్ సీఐ చంద్రబాబు, ఆర్ఐలు శ్రీనివాస్ నాయుడు, లతీఫ్ ఉద్దీన్, ఎస్ఐ లు ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొ న్నారు.

దసరా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలి

- ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నిరంతం పర్యవేక్షణ.

- జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

తెహెల్కా న్యూస్

సూర్యాపేట జిల్లా ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గారు సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. పండుగ వేళ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. బెట్టింగ్‌లు, జూదం, గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, పండుగలను సంప్రదాయబద్ధంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. దసరా సెలవుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహ నాలు నడపకూడదని తెలిపారు. ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇంటి భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలను ఏర్పాటు చేసుకో వాలని తెలిపారు. పండుగ కోసం స్వగ్రామాలకు వచ్చే యువత గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకూడదని ఎస్పీ సూచిం చారు. దసరా సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మైనర్ పిల్లలకు వాహ నాలు ఇవ్వకూడదని, ప్రమాదకర ప్రాంతాల్లో ఆడుకో కుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శాంతిబ ద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి దసరా పండుగను ప్రశాంతంగా జరుపు కోవాలని కోరారు. అత్యవసర సమయంలో సంప్రదించండి డయల్ 112 సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్:



8712686026, 8712686057 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి.

సైబర్ క్రైమ్ పోలీసుల చేతికి చిక్కిన 'డిజిటల్ అరెస్ట్' మోసగాళ్లు -- ఇద్దరు నిందితుల అరెస్టు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్‌తెహెల్కా న్యూస్



'డిజిటల్ అరెస్ట్' మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ నిందితులు 'మ్యూల్' (mule) బ్యాంక్ ఖాతాలను ఏర్పాటు చేయడంలో, మోసపూరిత పద్ధతుల్లో పొందిన నగదును ద్రా చేయడంలో మరియు ఆ డబ్బును వివిధ బ్యాంక్ ఖాతాల్లోకి మళ్లించడం ద్వారా లావాదేవీల జాడను (money trail) కప్పిపుచ్చడంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా, సైబర్ నేరగాళ్లతో కలిసి USDT (డిజిటల్ కరెన్సీ) లావాదేవీలను నిర్వహించడంలో సహకరించి, అందుకు ప్రతిఫలంగా కమిషన్లు పొందారు. కేసు నమోదు: క్రైమ్ నంబర్ 568/2025; ఐటీ చట్టంలోని సెక్షన్లు 66(జ), 66(ణ) మరియు బీఎన్ఎస్ (BNS) చట్టంలోని సెక్షన్లు 111(2)(ఎ), 318(4), 319(2), 336(3), 338, 340(2) కింద కేసులు నమోదు చేయబడ్డాయి.

-అరెస్టు చేసిన నిందితుల వివరాలు:

A-1: మహ్మద్ అష్ఫాక్ హుస్సేన్, తండ్రి: ముస్తాక్ హుస్సేన్, వయస్సు: 27 ఏళ్లు, వృత్తి: వ్యాపారం, నివాసం: అమీర్‌పేట, హైదరాబాద్.

A-2: అహ్మద్ నజీబ్ ఉద్దీన్, తండ్రి: మహ్మద్ అహ్మద్ ఉద్దీన్, వయస్సు: 27 ఏళ్లు, వృత్తి: వ్యాపారం, నివాసం: అమీర్‌పేట, హైదరాబాద్.

A-3: సచిన్, నివాసం: బెంగళూరు (పరారీలో ఉన్నాడు).

-కేసు వివరాలు:

03.03.2025న, 63 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగికి గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చాయి. వారు తమను తాము ఢిల్లీ పోలీసులు, సీబీఐ (CBI) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) అధికారులమని పరిచయం చేసుకున్నారు. బాధితుడు రూ. 6.8 కోట్ల (68 మిలియన్లు) మనీ లాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్నాడని నమ్మించి, అతడిని అరెస్టు చేస్తామని బెదిరించారు. తమ మాటలను నిజమని నమ్మించేందుకు, వారు నకిలీ అధికారిక పత్రాలను పంపారు. అంతేకాకుండా, బాధితుడి ఆధార్ వివరాలు మరియు వేలిముద్రలను ఈ నేరంలో దుర్వినియోగం చేశారని అబద్ధపు ఆరోపణలు చేశారు. నిందితులు బాధితుడి వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను సేకరించి, 'వెరిఫికేషన్' (ధృవీకరణ) పేరుతో అతడిని మరియు అతని కుమార్తెను డబ్బు బదిలీ చేసేలా ప్రేరేపించారు. ఆ డబ్బు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికారు. అంతేకాకుండా, వారిని అరెస్టు చేస్తామని బెదిరించి, జాతీయ భద్రత దృష్ట్యా ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా రహస్యంగా ఉంచాలని ఆదేశించారు. వారి మాటలను నమ్మిన బాధితుడు మరియు అతని కుమార్తె మొత్తం 29,17,668/- నగదును బదిలీ చేశారు. డబ్బు తిరిగి రాకపోవడంతో, తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. నిందితుల అరెస్టు: దర్యాప్తులో సేకరించిన సాంకేతిక ఆధారాల మేరకు, 17-10-2026న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. నారాయణ రెడ్డి మరియు ఆయన బృందం ఇద్దరు నిందితులను---మొహమ్మద్ అష్ఫాక్ హుస్సేన్ (A-1),అహ్మద్ నజీబ్ ఉద్దీన్ (A 2)---హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో అదుపులోకి తీసుకున్నారు. వారిని తదుపరి విచారణ నిమిత్తం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న A-1,A-2లు, బెంగళూరుకు చెందిన సచిన్ (A-3) అనే వ్యక్తితో వాట్సాప్ ద్వారా పరిచయం ఏర్పరుచుకున్నట్లు తేలింది. 'డిజిటల్ అరెస్టు' మోసాల ద్వారా బాధితుల నుంచి సేకరించిన డబ్బును, దర్యాప్తు సంస్థలకు దొరకకుండా ఉండేందుకు, A-3 ఒక పథకాన్ని రూపొందించాడు. దీని ప్రకారం, బాధితుల నుంచి వచ్చిన డబ్బును వివిధ బ్యాంక్ ఖాతాల ద్వారా మళ్లించి, 'క్యాష్ డిపాజిట్ మెషీన్ల' (CDM) ద్వారా నగదును జమ చేసేవారు. ఈ ప్రణాళికలో భాగంగా,A-1 నిందితుడు A-2 నుంచి బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించి A-3కి పంపాడు. ఆ తర్వాత, మోసపూరితంగా పొందిన డబ్బును A-3,A-2 అందించిన బ్యాంక్ ఖాతాలోకి బదిలీ చేశాడు. A-3 సూచనల మేరకు, A-1 మరియు A-2లు ఆ డబ్బును చెక్కుల ద్వారా ద్రా చేసి, జనవీల ద్వారా వేర్వేరు బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఆ తర్వాత, ఆ నగదుతో A-3 'ఖూణు' క్రిప్టోకరెన్సీని కొనుగోలు చేసి, దానిని ఆన్‌లైన్‌లో విక్రయించి తిరిగి భారతీయ రూపాయలుగా మార్చుకున్నాడు. ఈ లావాదేవీలకు సహకరించినందుకు, A-1,A-2లకు A-3 నుంచి కమీషన్లు అందాయి. అరెస్టు సమయంలో, నిందితులైన A-1, A-2ల వద్ద ఉన్న రెండు ఆపిల్ ఐఫోన్‌లను సైబర్ క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మోసపూరిత కార్యకలాపాలకు సంబంధించి భారతదేశవ్యాప్తంగా సుమారు 16 కేసులు నమోదైనట్లు విచారణలో వెల్లడైంది.అరెస్టు చేసిన నిందితులను హైదరాబాద్‌లోని సంబంధిత కోర్టులో హాజరుపరిచారు. పరారీలో ఉన్న నిందితు లను గుర్తించి పట్టుకోవడానికి, ఆర్థిక లావాదేవీలను పరిశీలించడానికి మరియు ఈ మోసంతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తుల ప్రమేయాన్ని గుర్తించడానికి తదుపరి విచారణ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ హైదరాబాద్ సిటీ, సీసీఎస్ (CCS), డీడీ (DD) విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎస్. చైతన్య కుమార్, ఐపీఎస్ (IPS) మార్గదర్శకత్వంలో, హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆర్. జి. శివ మారుతి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. ఈ బృందంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఎస్.ఐ.లు మోన్‌మోహన్ గౌడ్, జి. శివకుమార్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.



manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,50,990	10gms
22 kt	₹	1,35,350	10gms
SILVER	₹	2,16,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

-డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

-అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ.



అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 18,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

అబ్దుల్లాపూర్‌మెట్ మండల ముస్లిం మైనారిటీ కమిటీ సమన్వయంతో డ్రగ్ అవేర్‌నెస్ (మాదకద్రవ్యాలపై అవగాహన) కార్యక్రమం. నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో యువతకు మరియు సమావేశానికి హాజరైన ప్రజలకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు: వివిధ రకాల మాదకద్రవ్యాలు మరియు వాటి వల్ల కలిగే హానికరమైన ప్రభావాలు. మాదకద్రవ్యాల వ్యసనానికి సంబంధించిన లక్షణాలు మరియు హెచ్చరిక సంకేతాలు. మాదకద్రవ్యాలకు బానిసైన వారికి కౌన్సెలింగ్, చికిత్స మరియు పునరావాసం యొక్క ప్రాముఖ్యత. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడంలో యువత మరియు సమాజం పోషించాల్సిన పాత్ర. మాదకద్రవ్యాలను వినియోగించే వారు, విక్రయించే వారు సరఫరా చేసే వారి గురించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీసులకు సమాచారం అందించాల్సిన అవసరం. మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించేందుకు పోలీసులకు సహకరించి, సమిష్టిగా కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారిని కోరారు.

ఎన్నారై దంపతుల మహోన్నత దాతృత్వం..అందరికీ ఆదర్శం

- 10లక్షల వ్యయంతో త్రిపురవరం ప్రైమరీ పాఠశాలకు తరగతి గది నిర్మాణం

- సొంత ఖర్చులతో కట్టిస్తున్న వైనం

కోదాడ,అక్టోబర్ 18, (తెహెల్కా న్యూస్):



చదువు విలువ తెలిసిన దాతలు,సమాజంపై బాధ్యతతో చేసే సహాయం ఎంతోమంది భవిష్యత్తుకు వెలుగునిస్తుంది. అందుకు నిదర్శనంగా ఎన్నారై డా.పుందరి, సుందరి దంపతుల దాతృత్వం నిలుస్తోంది.వారు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం త్రిపురవరం ప్రాథమిక పాఠశాలలో సుమారు 10లక్షల రూపాయల సొంత ఖర్చుతో తరగతి గదిని నిర్మిస్తున్నారు. త్రిపురవరం ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరగడంతో అడ్మిషన్లు పెరిగాయి.దీంతో తరగతి గదుల కొరత తీవ్రంగా ఉంది.ఈ విషయం తెలుసు కున్న ఎన్నారై దంపతులు డా.పుందరి,సుందరి దంపతులు మానవతా దృక్పథంతో స్పందించారు.విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో 10లక్షల రూపాయలతో ఒక అదనపు తరగతి గది నిర్మాణాన్ని తమ సొంత నిధులతో చేపట్టారు.తమ సొంత గ్రామం కాకపోయినప్పటికీ,విద్యా సేవే పరమావధిగా భావించి వారు చేస్తున్న ఈ సహాయం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.నాణ్యమైన నిర్మాణ సామగ్రితో,అన్ని వసతులతో తరగతి గది నిర్మాణం జరుగుతోంది.పనులు శరవేగంగా సాగుతున్నాయి. తరగతి గది నిర్మాణ శంకుస్థాపనకు విచ్చేసిన ఎన్నారై దంపతులు డా.పుందరి,సుందరి దంపతులను విద్యా ర్థులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు ఆనందంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నారై దంపతులను స్థానిక సర్పంచ్ మాదాసు జ్యోతి కృష్ణ,మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాస్, హెచ్ఎం బోళ్ళ శ్రీదేవి ప్రత్యేకంగా అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలా దాతలు ముందుకు రావడం నిజంగా అభినందనీయమని,వీరి సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అందరూ చేయూత నివ్వాలని పిలుపునిచ్చారు.

ఘనంగా "బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్" జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 18 :తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల వినోద్ జన్మదిన వేడుకలు సూరారం మస్తాన్ బిల్డర్స్ లోని వారి నివాస కార్యాలయం వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వారాల వినోద్ ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవలో మరింత చురుకుగా వ్యవహరిస్తూ ప్రజాభివృద్ధికి, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండాలి కాంగ్రెస్ నాయకులు గంట శివ రెడ్డి

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 18 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో 227 డివిజన్లో దురా ్గదేవి మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులు శివ రెడ్డి సందర్శించి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, దురా ్గదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలం దరి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షి ంచారు శివ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండపాల నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా.

బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద పూల బతుకమ్మ సందడి

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ

అక్టోబర్ 18

బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో పూలతో భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకలకు విచ్చేసిన భక్తులు, ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ మరియు బాదం మిల్క్‌అందజేశారు. పండుగకు హాజరైన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అజయ్ రాయుడు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని బసంతి ఫౌండేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ప్రజల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించడమే ఇటువంటి వేడుకల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 18 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గిరి నగర్, రంగారెడ్డి నగర్, చింతల్, గణేష్ నగర్ డివిజన్లలో పలు దుర్గాదేవి మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుర్గాదేవి అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరి యాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం మండపాల కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండపాల నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎండమూరి కాలనీలో రూ.60 లక్షల సిఎంసి నిధులతో మంజూరైన సీసీ రోడ్లను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 18 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్ (277వ డివిజన్) ఎండమూరి కాలనీలో సిఎంసి (సిఎంసీ) నిధుల ద్వారా రూ.60 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, కాలనీల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ సుమన్, భీమ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అంజి రెడ్డి, చంద్రశేఖర్, రమేష్ రెడ్డి, మైనారిటీ నాయకులు షఫీ, ఫరీనా ఖాన్, గఫర్ రహీమ్, ఖలీమ్, శ్రీలత తదితర కాలనీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలతో ప్రజలు లబ్ధి పొందాలి.కౌన్సిలర్లు Md.లయిక్ అహ్మద్, సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్



తెహెల్కా న్యూస్ భువనగిరి 18-10-2026.

భువనగిరి పట్టణంలోని రేషన్ షాప్ నెం.16 లో 30,31వ వార్డు లకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఈ రోజు జరిగింది.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు Md.లయిక్ అహ్మద్, సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్‌లి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డులను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని,రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతు న్న సంక్షేమ ఫలాలు అందుకోవ డానికి ఈ స్మార్ట్ కార్డు ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్డు రాష్ట్రంలో ఒక ఐడెంటిటీ ప్రూఫ్ గా పనికి వస్తుందని,ఇందులో ఉన్న QR కోడ్ ద్వారా కార్డులోని పూర్తి సమాచారం తెలుస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం కొన్ని సంవత్సరాల నుంచి ఇవ్వని తెల్ల రేషన్ కార్డులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నో లక్షల మందికి ఇచ్చి,ప్రజలకు సన్న బియ్యం అందిస్తు ందని అన్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు అందుకొని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల ర్ Md.షఫీ అహ్మద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు Md.మన్సూర్,Md జబ్బార్ సంతోష్ నాయక్,తాజీ ర్ పాషా, కబీర్, రేషన్ షాప్ డీలర్ శేఖర్, అఫ్సర్,రసూల్ తదితరు లు పాల్గొన్నారు.

మధు ప్రెసిషన్ ఇంజనీరింగ్ వర్క్స్‌లో ఘనంగా విజయదశమి ప్రత్యేక పూజలు

- ఉద్యోగులకు పండుగ బోనస్‌లు, స్వీట్ల పంపిణీ
- బండి మధుసూదన్ రెడ్డి కుటుంబానికి ఘన సన్మానం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ
అక్టోబర్ 18



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లిలోని మధు ప్రెసిషన్ ఇంజనీరింగ్ వర్క్స్‌లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని సంస్థలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, సంస్థ యజమాని బండి మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు సంస్థ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్థ అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం, అందరి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ పూజలు చేశారు. విజయదశమి సందర్భంగా సంస్థ యాజమాన్యం ఉద్యోగుల పట్ల తన అభిమానాన్ని చాటుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం సిబ్బంది అందరికీ ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు ఉద్యోగులకు పండుగ బోనస్‌లను అందజేశారు. పండుగ వేళ యాజమాన్యం తమతో ఆనందాలను పంచుకోవడం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. సంస్థ యాజమాన్యం, ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సంస్థ యజమాని బండి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల కృషి, అంకితభావం ఎంతో కీలకమని పేర్కొంటూ, యాజమాన్యం, సిబ్బంది పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని, పండుగలు అందరి జీవితాల్లో నూతనోత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. బండి మధుసూదన్ రెడ్డి కుటుంబానికి సన్మానం: విజయదశమి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో భాగంగా సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ బాషా మరియు టీం సభ్యులు బుజ్జి, క్రాంతి కుమార్ లు శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామ దండోరా ఎడిటర్ నర్సింహా రావు, స్థానిక విలేకరి ప్రసాద్ లు శాలువాతో సత్కరించారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివ రెడ్డి, జి.ఎల్.ఎన్. రెడ్డి, ఉపేందర్ రెడ్డిలు సంస్థ యజమాని బండి మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. భారీ గజమాలతో కుటుంబ సభ్యులను సత్కరించి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు, పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఉద్యోగులకు బోనస్‌ల పంపిణీ, కుటుంబ సభ్యులకు సన్మానం వంటి కార్యక్రమాలతో మధు ప్రెసిషన్ ఇంజనీరింగ్ వర్క్స్‌లో పండుగ సందడి నెలకొంది. సంస్థ యాజమాన్యం, సిబ్బంది, నాయ కులు పరస్పరం విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. పండుగలు సామాజిక ఐక్యతను, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంతో పాటు అందరిలో సోదరభావాన్ని చాటుతాయని ఈ వేడుకలు మరోసారి స్పష్టం చేశాయి.

అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నిత్య అన్నదాత వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ
అక్టోబర్ 18



గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్‌లో ఉన్న శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపాకటాక్షాలను పొందారు. నిత్య అన్నదాత వడ్డేపల్లి రాజేశ్వరరావు సహకారంతో ఆలయంలో నిర్వహి ంచిన నిత్య అన్నదాన కార్యక్రమం ఆయన చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వరరావు భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి సేవ చేసుకున్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు అమ్మవారి తీర్థప్రసాదాలను భక్తిశ్రద్ధలతో స్వీకరించి, జగన్ గురూజీ ఆశీస్సులు పొందారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నదానం మహాదా నమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అత్యంత గొప్ప సేవ అని పేర్కొన్నారు. భగవంతుని సేవతో పాటు ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం ద్వారా మానవ సేవలో భాగస్వాములయ్యే అవకాశం లభిస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జగన్ గురూజీ, గొట్టిము క్కుల జస్వంత్ రావు, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, దేశాల్ మిత్రమండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ విద్యార్థులకు ఆర్థిక పాఠాలు..!

-స్టాక్ మార్కెట్‌పై సెబీ అవగాహన
-సిప్, మ్యూచువల్ ఫండ్లపై ప్రత్యేక తరగతులు..
-పెట్టుబడులు, రిస్క్‌లపై వివరణ

తెహెల్కా న్యూస్ (అక్టోబర్ 18) హైదరాబాద్ :



స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై అవగాహన పెంచు కునేలా ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులకు సెబీ అధికారులు ప్రత్యేక తరగతులు నిర్వహి స్తున్నారు. కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థ లకు షేర్ మార్కెట్ పనితీరు, పెట్టుబడి విధానాలు, లాభనష్టాలు, మార్కెట్ విశ్లేషణపై అవగాహన కల్పిస్తున్నారు. మార్కెట్‌లో వచ్చే మార్పులను గమని ంచడం, పెట్టుబడుల విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం ఎలాగో వివరిస్తున్నారు. విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్, సెబీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు సిస్టమేటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్), మ్యూచువల్ ఫండ్ల పనితీరు, వాటిలో పెట్టుబడులు పెట్టే విధానాలపై వివరాలు అందిస్తున్నారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా పెట్టుబడుల అవకాశాలతో పాటు వాటిలో ఉండే రిస్క్‌లను కూడా తెలియజేస్తున్నారు.

-మార్కెట్‌పై అవగాహన అవసరం

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టేముందు దాని పనితీరు, ఒడుదొడుకుల గురించి తెలుసుకోవాలని సెబీ అధికారులు సూచిస్తున్నారు. సిప్ ద్వారా క్రమం తప్పకుండా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే విధానం, దీర్ఘకాలంలో సంపద వృద్ధికి ఉండే అవకా శాలను వివరిస్తున్నారు. అయితే మార్కెట్ పరిస్థి తులకు అనుగుణంగా రాబడులు మారుతాయని, పెట్టుబడులకు నష్టభయం కూడా ఉంటుందని విద్యా ర్థులు గుర్తించాలని చెబుతున్నారు. మ్యూచువల్ ఫండ్లు, సిప్ విధానాలపై అవగాహన ఉంటే పెట్టు బడుల నిర్ణయాలను సొంతంగా విశ్లేషించుకునే సామ ర్థ్యం పెరుగుతుందని అధికారులు అభిప్రాయ పడుతు న్నారు. ఇటీవలి కాలంలో పెట్టుబడి ధోర ణుల్లో వస్తున్న మార్పులను పరిశీలిస్తూ, తొందర పాటు నిర్ణయాలకు దూరంగా ఉండాలని సూచిస్తు న్నారు.

-ట్రేడింగ్‌పై ప్రత్యేక శిక్షణ

కామర్స్, ఎంబీఏ విద్యార్థులకు స్టాక్ మార్కెట్ పరి జ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని భావి స్తూ మార్కెట్ కదలికలు, ట్రేడింగ్ విధానాలు, బుల్--బేర్ మార్కెట్లపై ప్రత్యేకంగా వివరిస్తున్నారు. మార్కెట్ పరిస్థితులను అంచనా వేయడం, పెట్టుబ డులకు సం బంధించిన సమాచారాన్ని విశ్లేషించడం వంటి అం శాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం కామర్స్ విద్యార్థులతో పాటు ఇంజినీరింగ్ విద్యార్థులు కూడా షేర్ మార్కెట్‌పై ఆసక్తి చూపు తున్నారు. కొం దరు తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీతోనే షేర్లు కొనుగోలు చేస్తూ ట్రేడింగ్ చేస్తున్నారు. ఈ నేప థ్యంలో విద్యార్థి దశ నుంచే ఆర్థిక వ్యవహారాలపై అవగాహన పెంచుకోవడం, పెట్టుబడుల్లో జాగ్రత్తలు పాటించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

బిజినెస్

ప్రపంచంలో అత్యుత్తమ బ్యాంక్‌గా ఎస్‌బీఐ



దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కి అంతర్జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ప్రకటించిన 'వరల్డ్స్ బెస్ట్ కన్స్యూమర్ బ్యాంక్ – 2026' అవార్డును వరుసగా రెండో ఏడాది ఎస్‌బీఐ గెలుచుకుంది. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్ వార్షిక సమావేశం సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. డిజిటల్ ఆవిష్కరణలు, నాణ్యమైన బ్యాంకింగ్ సేవల విస్తరణ, అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక సేవలను చేరువ చేయడంలో బ్యాంక్ చూపుతున్న నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు.



జోస్ అలుక్కాస్‌లో ప్రత్యేక ఆఫర్లు



జువెలరీ రిటైలర్ జోస్ అలుక్కాస్.. తెలంగాణలో ప్రత్యేక ఆఫర్లతో స్టోర్ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్, బేగంపేట్, కూకట్‌పల్లి, చందానగర్ సహా నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ షోరూమ్‌ల్లో ఈ నెల 21 వరకు ఈ ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయని జోస్ అలుక్కాస్ వెల్లడించింది. షోరూమ్ వార్షికోత్సవాల్లో భాగంగా సరికొత్త డిజైన్లతో కూడిన బంగారం, వజ్రాలు, ప్లాటినం ఆభరణాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. ఎంపిక చేసిన డైమండ్ జువెలరీపై ఎలాంటి మేకింగ్ చార్జీలు విధించటం లేదని తెలిపింది. అలాగే బంగారు ఆభరణాల తయారీ చార్జీలపై 30 శాతం వరకు రాయితీతో పాటు వజ్రాభరణాలు, ప్లాటినం ఆభరణాలపై 30 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు పేర్కొంది. ఆఫర్ సమయంలో ప్రతి కొనుగోలుపై ప్రత్యేక బహుమతిని కూడా అందిస్తున్నట్లు జోస్ అలుక్కాస్ తెలిపింది. జోస్ అలుక్కాస్‌కు తెలంగాణ కీలక మార్కెట్ ఉందని, కొన్నేళ్లుగా వినియోగదారులు తమను ఎంతగానో ఆదరిస్తూ వస్తుండటంతో వారి కోసం ప్రత్యేకంగా స్టోర్ వార్షికోత్సవం పేరిట ప్రత్యేక ఆఫర్లను తీసుకువచ్చినట్లు సంస్థ ఎండీ పాల్ అలుక్కాస్ వెల్లడించారు.

శాంసంగ్ దీపావళి ధమాకా.. ఏఐ ఉపకరణాలపై అదిరిపోయే డీల్స్!



ప్రముఖ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్, దీపావళి 2026 పండుగ సీజన్‌ను పురస్కరించుకుని తన 'బిస్పోక్ ఏఐ' గృహోపకరణాలపై ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. ఈ ఆఫర్లలో భాగంగా వినియోగదారులకు భారీ క్యాష్‌బ్యాక్, సులభమైన ఈఎంఐ సదుపాయాలు కల్పిస్తోంది. ఈ ఆఫర్లు నవంబర్ 15 వరకు అందుబాటులో ఉంటాయి. శాంసంగ్ పలు మోడళ్ల రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, వాక్యూమ్ క్లీనర్లు, ఓవెన్లు, డిష్ వాషర్లలో బిస్పోక్ ఏఐ ఫీచర్లను అందజేస్తోంది. ప్రధాన ఆఫర్లు ఇవే.. ఎంపిక చేసిన బిస్పోక్ ఏఐ ఉపకరణాలపై గరిష్టంగా రూ.20,000 వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. కేవలం రూ.888 ప్రారంభ ఈఎంఐతో ఉత్పత్తులను కొనుగోలు చేసే వెసులుబాటు కల్పించారు. దీనితో పాటు 'ట్రిపుల్ జీరో ఆఫర్' కూడా అందిస్తున్నారు. దీని కింద జీరో డౌన్‌పేమెంట్, జీరో ప్రాసెసింగ్ ఫీజు, 6 నుంచి 10 నెలల వరకు జీరో వడ్డీతో ఈఎంఐలు చెల్లించవచ్చు. శాంసంగ్ ఫైనాన్స్‌ం ద్వారా ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, టీవీఎస్ క్రెడిట్ వంటి సంస్థలతో కలిసి ఈ ఫైనాన్సింగ్ సదుపాయాలను అందిస్తున్నారు. అలాగే, శాంసంగ్ కేర్‌ం కింద అదనంగా 3 సంవత్సరాల వరకు వారంటీ పొందే అవకాశం కూడా ఉంది. ఏఐ ఫీచర్లతో కొత్త అనుభూతి శాంసంగ్ తన 2026 బిస్పోక్ ఏఐ ఉపకరణాలను 'నిజమైన ఇంటి నేస్తాలు' (ప్రతీబవ ఎశీఎవ జశీఎజూఅఅశీఅం)గా అభివర్ణిస్తోంది. ఫ్యామిలీ హబ్ రిఫ్రిజిరేటర్‌లో జనరేటివ్ ఏఐ, ఏఐ ఫుడ్ మేనేజర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ టెక్నాలజీ ఫ్రిజ్‌లోని ఆహార పదార్థాలను గుర్తించి, వాటి నిల్వలను ట్రాక్ చేస్తుంది. స్మార్ట్‌థింగ్స్ ఫుడ్ యాప్ ద్వారా వంటకాలను సూచించడమే కాకుండా, గడువు ముగిసే పదార్థాల గురించి హెచ్చరిస్తుంది. ఈ ఆఫర్లపై శాంసంగ్ ఇండియా డిజిటల్ అప్లయెన్సెస్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ గుఫ్రాన్ ఆలం మాట్లాడుతూ, "మా ఏఐ ఉపకరణాలు వినియోగదారుల రోజువారీ పనులను సులభతరం చేస్తాయి. ఈ దీపావళిని మరింత ప్రత్యేకం చేయాలనే ఉద్దేశంతో ఈ ఆఫర్లను అందిస్తున్నాం" అని తెలిపారు. శాంసంగ్ అధికారిక వెబ్‌సైట్, ప్రముఖ ఈ-కామర్స్ సైట్లు, దేశవ్యాప్తంగా ఉన్న రిటైల్ స్టోర్లలో ఈ ఆఫర్లను పొందవచ్చు.

స్పోర్ట్స్

విండీస్ కెప్టెన్ కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీల పోటీ.. రేసులో ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్!



వెస్టిండీస్ టీ20 కెప్టెన్ షాయ్ హోప్ తన అద్భుతమైన ఫామ్‌తో ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని బలంగా ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే భారత పర్యటనలో సెంచరీల మోత మోగించి, పరుగుల వరద పారించిన హోప్, రాబోయే ఐపీఎల్ 2027 వేలంలో కీలక ఆటగాడిగా మారడం ఖాయంగా కనిపిస్తోంది. అతని ప్రస్తుత ఫామ్, బహుముఖ నైపుణ్యాల దృష్ట్యా పలు జట్లు అతడిని దక్కించుకోవడానికి పోటీ పడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.భారత్‌తో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో షాయ్ హోప్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సిరీస్‌ను 2-2తో సమం చేయడంలో విండీస్ తరఫున కీలక పాత్ర పోషించాడు. వన్డేల్లోనూ స్థిరమైన ప్రదర్శన కనబరిచాడు. అంతేకాకుండా, ఈ పర్యటనలో ఒక ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఫుల్ మెంబర్ ప్లేయర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో, డిసెంబర్‌లో జరగనున్న ఐపీఎల్ వేలంలో అతనికి భారీ డిమాండ్ ఏర్పడే అవకాశాలున్నాయి. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడిన హోప్‌ను తిరిగి దక్కించుకోవడానికి కొన్ని జట్లు ఆసక్తి చూపుతున్నాయి.ఢిల్లీ క్యాపిటల్స్‌ంహోప్‌కు ఇది పాత జట్టు. కేఎల్ రాహుల్‌తో కలిసి ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉండటంతో పాటు, నంబర్ 3 స్థానంలోనూ బ్యాటింగ్ చేయగలడు. అంతేకాకుండా, వికెట్ కీపింగ్ కూడా చేయగల సామర్థ్యం అతనికి అదనపు బలం. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని తిరిగి జట్టులోకి తీసుకురావడానికి మొగ్గు చూపవచ్చు. రాజస్థాన్ రాయల్స్ రాజస్థాన్ రాయల్స్ జట్టుకు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ రూపంలో బలమైన ఓపెనింగ్ జోడీ ఉంది. అయినప్పటికీ, వారికి నమ్మకమైన బ్యాకప్ ఓపెనర్‌తో పాటు టాప్ ఆర్డర్‌లో స్థిరంగా ఆడగల ఆటగాడి అవసరం ఉంది. హోప్ ఈ రెండు పాత్రలకూ సరిగ్గా సరిపోతాడు. అతని అనుభవం జట్టుకు అదనపు బలాన్ని చేకూరుస్తుంది. గుజరాత్ టైటాన్స్‌శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్‌లతో గుజరాత్ టైటాన్స్ టాప్ ఆర్డర్ పటిష్ఠంగా కనిపిస్తోంది. అయితే, వారికి సరైన బ్యాకప్ లేకపోవడం ఒక బలహీనత. ఈ నేపథ్యంలో, టాప్ ఆర్డర్‌లో ఎక్కడైనా బ్యాటింగ్ చేయగల, వికెట్ కీపింగ్ కూడా అందించగల షాయ్ హోప్ ఆ జట్టుకు ఒక చక్కటి ఎంపిక కాగలడు. కీలక సమయాల్లో జట్టుకు అండగా నిలిచే ఆటగాడిగా అతడిని గుజరాత్ పరిగణించే అవకాశం ఉంది.

వైభవ్ విషయంలో గంభీర్.. ధోనీ విషయంలో గంగూలీ.. యాజమాన్యంలో ఎంత తేడా!



టీమిండియా యువ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి నిరీక్షణ తప్పడం లేదు. వెస్టిండీస్‌తో ఇటీవల ముగిసిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో జట్టుకు ఎంపికైనప్పటికీ, అతనికి ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడే అవకాశం రాలేదు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. వైభవ్ మరికొంత కాలం వేచి చూడాల్సిందేనని పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఈ నిర్ణయం ఇప్పుడు భారత క్రికెట్ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.ప్రస్తుతం జట్టులో స్థిరపడిన ఓపెనింగ్ జోడీ అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లకే యాజమాన్యం ప్రాధాన్యత ఇచ్చింది. ఫామ్‌లో ఉన్నంత మాత్రాన తుది జట్టులో చోటు దక్కుతుందని భావించకూడదని, సీనియర్ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం, భద్రతాభావం కల్పించడం ముఖ్యమని కోచ్ గంభీర్ గతంలోనే వైభవ్‌కు వివరించినట్లు తెలుస్తోంది. నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లకే తమ మొదటి ప్రాధాన్యత అని యాజమాన్యం స్పష్టం చేసింది.ఈ పరిణామం మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ నాయకత్వ శైలిని గుర్తుకు తెస్తోంది. ముఖ్యంగా ఎంఎస్ ధోనీ విషయంలో గంగూలీ అనుసరించిన వైఖరికి, గంభీర్ వ్యూహానికి మధ్య ఉన్న తేడాపై విశ్లేషణలు మొదలయ్యాయి. ధోనీ తన అంతర్జాతీయ కెరీర్ ఆరంభంలో తొలి నాలుగు ఇన్నింగ్స్‌లలో విఫలమైనప్పటికీ, గంగూలీ అతనిపై నమ్మకం ఉంచి వరుస అవకాశాలు కల్పించాడు. ఆ నమ్మకాన్ని నిలబెడుతూ ధోనీ పాకిస్థాన్‌పై 148 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో చెలరేగి తన కెరీర్‌ను గొప్పగా మలుచుకున్నాడు. ఒక ఆటగాడిని ఎంపిక చేశాక, వారిపై ఒత్తిడి తగ్గించి సహజంగా రాణించేందుకు కనీసం పది మ్యాచ్‌లైనా అవకాశాలు ఇవ్వాలన్నది గంగూలీ సిద్ధాంతం. ప్రతిభావంతులైన యువకులకు అండగా నిలబడితేనే వారు భవిష్యత్ స్టార్లుగా ఎదుగుతారని దాదా బలంగా నమ్మేవాడు. ఇప్పుడు టీమిండియా తదుపరి న్యూజిలాండ్‌లో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లోనైనా వైభవ్ సూర్యవంశీకి యాజమాన్యం అవకాశం ఇస్తుందా? లేక గంభీర్ తన వ్యూహానికే కట్టుబడి ఉంటాడా? అనేది ఆసక్తికరంగా మారింది.

స్పోర్ట్స్

ఒక్క పరుగుకే గిల్ ను వెనక్కిపంపిన ఛత్తీస్‌గఢ్ బౌలర్.



టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు రంజీ ట్రోఫీ రీఎంట్రీ కలిసిరాలేదు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన అతను, ఛత్తీస్‌గఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. పంజాబ్ తరఫున ఆడుతున్న గిల్, కేవలం ఒక్క పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఛత్తీస్‌గఢ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అజయ్ మండల్ అద్భుతమైన బంతితో అతడిని క్లీన్ బౌల్డ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. మొహాలీలోని కొత్త పీసీఏ స్టేడియంలో ఆదివారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టులో గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇన్నింగ్స్ 27వ ఓవర్‌లో బౌలింగ్‌కు వచ్చిన అజయ్ మండల్.. తన మూడో బంతికే గిల్‌ను బోల్తా కొట్టించాడు. బంతి లైన్ ను అంచనా వేయడంలో పూర్తిగా విఫలమైన గిల్, దాన్ని అడ్డుకోలేకపోయాడు. బంతి నేరుగా బ్యాట్, ప్యాడ్ మధ్యలో నుంచి దూసుకెళ్లి మిడిల్ స్టంప్‌ను గిరాటేసింది. దీంతో కేవలం 5 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగుకే గిల్ తన ఇన్నింగ్స్‌ను ముగించాడు. భారత జట్టు త్వరలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. ఈ కీలక పర్యటనకు ముందు రెడ్ బాల్ క్రికెట్‌లో తగినంత ప్రాక్టీస్ పొందాలనే ఉద్దేశంతోనే గిల్ ఈ రంజీ మ్యాచ్‌లో ఆడేందుకు నిర్ణయించుకున్నాడు. సీజన్‌లోని తొలి మ్యాచ్‌కు దూరంగా ఉన్న అతను, ఈ మ్యాచ్ కోసం ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చాడు. కానీ, ఊహించని విధంగా విఫలం కావడం అభిమానులను నిరాశపరిచింది.

‘డీసీ’ (సోనీ లివ్) మూవీ రివ్యూ!

ఒక స్టార్ హీరోకి ఎంతటి క్రేజ్ ఉంటుందో, దర్శకుడిగా అంతటి క్రేజ్ ను సంపాదించుకున్నారు లోకేశ్ కనగరాజ్. ఆయన కథానాయకుడిగా రూపొందిన తొలి సినిమానే ‘డీసీ’. గతంలో ‘సానికాయుధం’ వంటి విభిన్నమైన చిత్రాన్ని అందించిన దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ తెరకెక్కించిన సినిమా ఇది. ఆగస్టు 7వ తేదీన ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేశారు. 100 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, ఈ నెల 16వ తేదీ నుంచి ఐదు భాషల్లో ‘సోనీ లివ్’లో స్ట్రీమింగ్ అవుతోంది.దేవదాస్ (లోకేశ్ కనగరాజ్) సెబాస్టియన్ .. కిట్టూ .. నరసింహన్ .. నేరస్థులు. జైలు శిక్షను అనుభవిస్తున్న సమయంలోనే వీళ్లందరి మధ్య స్నేహం ఏర్పడుతుంది. బయటికి వచ్చిన తరువాత ఒక గ్యాంగ్ గా ఏర్పడి దొంగతనాలు చేస్తుంటారు. ఆ క్రమంలోనే ప్రభుత్వానికి సంబంధించిన ఆయుధాలు తరలించబడుతూ ఉండగా దారి కాసి కొట్టేస్తారు. ఆ సమయంలోనే వీళ్ల చేతిలో ఒక పోలీస్ ఆఫీసర్ చనిపోతాడు. దాంతో దాస్ గ్యాంగ్ పై పోలీస్ గట్టి నిఘా పెడుతుంది. ఆ ప్రదేశంలో ఒక చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేస్తుంది. ఒక రైతు తన కొడుకును పట్నంలో చదివించడం కోసం పొలం అమ్మేస్తాడు. అలా వచ్చిన 7 లక్షల రూపాయలతో ఆ ప్రదేశం మీదుగా వెళుతుంటాడు. అక్కడ కాపలాగా ఉన్న పోలీసులు ఆ రైతు దగ్గర డబ్బును నొక్కేసి అతనిని చంపేస్తారు. ఈ విషయాన్ని అతని భార్య పైఅధికారులకు ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినా ఎవరూ పట్టించుకోరు. దాంతో ఆమె ఈ విషయాన్ని దాస్ తో చెప్పి కన్నీళ్లు పెట్టుకుంటుంది. ఆ రైతు డబ్బులను పోలీసుల దగ్గర నుంచి తీసుకుని ఆమె కి ఇచ్చేయాలని దాస్ భావిస్తాడు. ఒక హోటల్లో పాటలు పాడే పార్వతి (సంజనా కృష్ణమూర్తి)తో దాస్ ప్రేమలో పడతాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. అయితే పోలీసులకు .. దాస్ కి కాల్పులు జరుగుతున్న సమయంలో ఆమె చనిపోతుంది. అక్కడి నుంచి తప్పించుకున్న దాస్ కి చంద్ర (వామికా గబ్బి) పరిచయమవుతుంది. ఆమె గతం తెలుసుకున్న దాస్ ఆమెను అక్కడి నుంచి బయటికి తీసుకురావాలనుకుంటాడు. డబ్బు కోసం దాస్ తిరుగుతున్నాడని తెలుకున్న ఆమె, అతనికి డబ్బు సర్దుబాటు చేయాలను కుంటుంది. అసలు దాస్ గతం ఏమిటి? అతను ఎందుకు జైలుకు వెళతాడు? చంద్ర ఎలాంటి పరిస్థితులలో వేశ్యగా మారుతుంది? ఆమె కారణంగా దాస్ జీవితం ఎలాంటి మలుపు తిరుగుతుంది? రైతు కోల్పోయిన డబ్బును తిరిగి అతని భార్యకి చేర్చడం కోసం దాస్ ఎలాంటి ప్రమాదాలను ఎదుర్కోవలసి వస్తుంది? అనేది మిగతా కథ.ప్రతి హంతకుడి వెనుక అతను అలా మారడానికి ఒక బలమైన కారణం కనిపిస్తుంది. అలాగే ప్రతి వేశ్య వెనుక ఒక కన్నీటి కథ వినిపిస్తుంది. అలాంటి ఒక హంతకుడు .. ఒక వేశ్య చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకున్నాడు. ఎలాంటి పరిస్థితులలో ఈ ఇద్దరూ కలుసుకున్నారు .. ఇద్దరూ కలుసుకున్న తరువాత వాళ్లకి ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయి .. వాటిని వాళ్లు ఎలా అధిగమిస్తారు .. అనే అంశాలు ఈ కథలో చోటుచేసుకుంటాయి. సాధారణంగా హంతకుడినిగానీ .. వేశ్యను గాని సానుభూతి కోణంలో అర్థం చేసుకోవడానికి ఎవరూ ప్రయత్నించరు. ఆవేశంలో తొందరపడి హత్య చేసి ఉంటారు .. కష్టపడి పనిచేయడం ఇష్టం లేనివారు వేశ్యగా మారతారని అనుకుంటారు. అయితే ఈ కథలో ఇద్దరు పాత్రలకు సంబంధించిన వ్యక్తిత్వాలను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. మానవీయ కోణంలో ప్రేక్షకులు ఆ పాత్రలను గురించిన ఆలోచన చేసేలా ఉంటాయి. నమ్మినవారి కోసం చివరివరకూ నిలబడటం అనేది దాస్ పాత్ర వైపు నుంచి కనిపిస్తే, అలా తన కోసం నిలబడినవారిని కడవరకూ కాపాడుకోవడమనేది చంద్ర పాత్ర వైపు నుంచి కనిపిస్తుంది. పరిస్థితులు తప్పు చేయించినా .. తప్పుడు మార్గంలో నడిపించినా మానవత్వాన్ని మరిచిపోకపోవడం ఈ పాత్రల గొప్పతనంగా కనిపిస్తుంది. తుపాకులు .. కత్తులు ఆత్మరక్షణకు మాత్రమే ఉపయోగపడతాయి. స్నేహం – ప్రేమ మాత్రమే ఆత్మ సంతృప్తిని ఇవ్వగలు గుతాయని నిరూపించిన సినిమా ఇది. దాస్ గ్యాంగ్ ఆయుధాలను కాజేయడం .. డబ్బు కోసం రైతును పోలీసులే హత్య చేయడం వంటి ఆరంభ



సన్నివేశాలు ఆడియన్స్ లో ఆసక్తిని రేకెత్తిస్తాయి. ఆ తరువాత సన్నివేశాలు కాస్త రొటీన్ గా అనిపించినప్పటికీ, ప్రీ క్లైమాక్స్ .. క్లైమాక్స్ దగ్గరికి వచ్చేసరికి కథా బలం పెరుగుతూ వెళుతుంది. యాక్షన్ వెనకున్న బలమైన ఎమోషన్ కనెక్ట్ అవుతూ వస్తుంది. ఓ హంతకుడు .. ఓ వేశ్య .. ఓ అమాయకుడైన రైతు .. పోలీస్ డిపార్ట్ మెంట్ .. ఈ నాలుగు ట్రాకులను కలుపుతూ ఈ కథను నడిపించిన తీరు మెప్పిస్తుంది. హీరోగా ఇది మొదటి సినిమానే అయినప్పటికీ లోకేశ్ కనగరాజ్ బాగా చేశాడు. ఇక సంజనా కృష్ణమూర్తి చాలా అందంగా .. ఆకర్షణీయంగా కనిపిస్తుంది. వామికా గబ్బి ఎప్పటిలానే తన నటనతో ఆకట్టుకుంటుంది. కళానిధి మారన్ నిర్మాణ విలువలు బాగున్నాయి. ముఖేశ్ ఫొటోగ్రఫీ .. అనిరుధ్ నేపథ్య సంగీతం .. ప్రసన్న ఎడిటింగ్ ఫరవాలేదు. ‘కాలం అనేక పరీక్షలతో నిన్ను చాలా కఠినంగా మార్చవచ్చు. కానీ అవతలివారిని ఆదుకోవడం .. సాయపడటం మాత్రం మరిచిపోకు. ఎందుకంటే నువ్వు మనిషివనే విషయాన్ని గుర్తుచేసేవి అవే’ అనే సందేశాన్ని ఇచ్చిన సినిమా ఇది. యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు ఈ సినిమాను చూడొచ్చు.

పార్టీ మధ్యలో రణ్‌వీర్ ప్యాంట్ చిరిగింది
సూది, దారం తీసి భర్త పరువు కాపాడిన దీపికా పదుకొణె!

బాలీవుడ్‌లో అత్యంత పాప్యులర్ రణ్‌వీర్ సింగ్, దీపికా పదుకొణె జంట ఒకటి. వెండితెరపైనే కాకుండా నిజ జీవితంలోనూ వారి మధ్య ఉండే కెమిస్ట్రీకి ఎంతో మంది అభిమానులు ఉన్నారు. తాజాగా, ఈ జంటకు సంబంధించిన ఒక సరదా సంఘటన సోషల్ మీడియాలో మరోసారి చక్కర్లు కొడుతోంది. పార్టీ మధ్యలో భర్త రణ్‌వీర్ ప్యాంట్ చినిగిపోతే, దీపిక స్వయంగా సూది, దారం పట్టుకుని కుట్లు వేసిన ఆసక్తికరమైన విషయాన్ని ఆమె గతంలో వెల్లడించారు.‘ది కపిల్ శర్మ షో’కు హాజరైనప్పుడు దీపిక ఈ సంఘటనను గుర్తుచేసుకున్నారు. తామిద్దరం బార్సిలోనాలో ఒక మ్యూజిక్ ఫెస్టివల్‌కు వెళ్లామని, అక్కడ రణ్‌వీర్ తన సహజమైన ఎనర్జీతో డ్యాన్స్ చేస్తున్నాడని తెలిపారు. “ఆ సమయంలో అతను చాలా లూజ్‌గా ఉన్న ప్యాంట్ వేసుకున్నాడు. ఏదో వెరైటీ స్టెప్ వేస్తూ డ్యాన్స్ చేస్తున్నాడు. అంతలోనే ఒక్కసారిగా అది ‘ఫట్’ మని చప్పుడొచ్చి చిరిగిపోయింది” అని దీపిక నవ్వుతూ చెప్పారు.వెంటనే స్పందించిన దీపిక, తన బ్యాగ్ నుంచి సూది, దారం బయటకు తీసి అక్కడికక్కడే కుట్లు వేయడం ప్రారంభించానని తెలిపారు. “నేను ‘ఒక్క నిమిషం ఆగు’ అని చెప్పి, నా బ్యాగ్ నుంచి సూది, దారం తీశాను. చుట్టూ ఉన్నవాళ్లంతా డ్యాన్స్‌తో ఎంజాయ్ చేస్తుంటే, నేను మాత్రం ఆ పార్టీ మధ్యలో అతని ప్యాంట్‌కు కుట్లు వేస్తున్నాను” అని ఆ ఫన్నీ ఇన్సిడెంట్‌ను ఆమె వివరించారు. ఈ సంఘటన వారి మధ్య ఉన్న అన్యోన్యతకు, దీపిక సమయస్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుంది.చాలా సంవత్సరాల ప్రేమాయణం తర్వాత రణ్‌వీర్, దీపిక 2018లో ఇటలీలో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. మొదట కొంకణి సంప్రదాయంలో, ఆ తర్వాత ఆనంద్ కరాజ్ పద్ధతిలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్-లీలా, బాజీరావ్ మస్తానీ, పద్మావత్, 83 వంటి విజయవంతమైన చిత్రాల్లో ఈ జంట కలిసి నటించి ప్రేక్షకులను మెప్పించింది.



వ్యక్తిగత జీవితంలోనూ ఈ జంట ఎంతో సంతోషంగా ఉంది. 2024 సెప్టెంబర్ 8న వీరికి మొదటి సంతానంగా ‘దువా’ అనే పాప జన్మించింది. ఇటీవలే, 2026 సెప్టెంబర్ 19న, ఈ జంట రెండోసారి తల్లిదండ్రులయ్యారు. మరో పండంటి ఆడబిడ్డ వారి కుటుంబంలోకి అడుగుపెట్టింది. ఈ వార్తలతో వారి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చిన్నప్పుడు నన్ను అక్షయ్ ఖన్నా ఏడిపించాడు: కరణ్ జోహార్

బాలీవుడ్ ప్రముఖ ఫిల్మ్‌మేకర్ కరణ్ జోహార్, నటుడు అక్షయ్ ఖన్నా మధ్య చిన్ననాటి నుంచే పరిచయం ఉంది. అయితే, తన చిన్నతనంలో అక్షయ్ ఖన్నా తనను బాగా ఏడిపించేవాడని కరణ్ జోహార్ గతంలో ఒకసారి వెల్లడించారు. ఈ ఆసక్తికర సంఘటనను ఆయన తన ‘కాఫీ విత్ కరణ్’ షోలోనే పంచుకున్నారు.2007లో ప్రసారమైన ఒక ఎపిసోడ్‌కు అక్షయ్ ఖన్నా, అనిల్ కపూర్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణ్ ఒక పాత జ్ఞాపకాన్ని గుర్తుచేసుకున్నారు. “మేమిద్దరం చిన్నప్పుడు సౌత్ బొంబాయిలో పక్కింటివాళ్లం. నేను చాలా పేలవంగా బ్యాడ్మింటన్ ఆడేవాడిని. కానీ అక్షయ్ అద్భుతంగా ఆడేవాడు. అతను కోర్టులోకి వచ్చి, సరిగా ఆడని నాతో పాటు మరికొందరిని ‘నువ్వు, నువ్వు... కోర్టు నుంచి బయటకు వెళ్ళండి’ అని గట్టిగా చెప్పేవాడు. మేం మౌనంగా వెళ్లిపోయేవాళ్లం. ఆ సంఘటన నా మనసులో బలంగా ముద్రపడిపోయింది” అని కరణ్ వివరించారు. మొదట అక్షయ్ ఈ విషయాన్ని సరదాగా కొట్టిపారేస్తూ, కరణ్ కల్పించి చెబుతున్నాడని అన్నారు. అయితే, కరణ్ నిజమేనని చెప్పడంతో చివరికి అక్షయ్ ఆ సంఘటనపై క్షమాపణలు తెలిపారు. ఆసక్తికరంగా, అక్షయ్ ఖన్నా ఇప్పటివరకు కరణ్ దర్శకత్వంలో నటించనప్పటికీ, 2017లో కరణ్ నిర్మాణ సంస్థ ‘ధర్మ ప్రొడక్షన్స్’ నిర్మించిన ‘ఇత్తెఫాక్’ చిత్రంలో ఆయన హీరోగా నటించారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com